క్లుప్తంగా

రద్దీ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి



చలివేంద్రం ప్రారంభిస్తున్న కలెక్టర్

నిర్మల్‌చైన్‌గేట్: ఎండలు పెరుగుతున్నందున పట్టణంలోని బస్టాండ్, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని శివాజీచౌక్‌లో మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, కమిషనర్ జగదీశ్వర్, తహసీల్దార్ రాజు, డీఈ హరిభువన్ పాల్గొన్నారు.

పరీక్షాకేంద్రాల వద్ద బందోబస్తు

నిర్మల్‌టౌన్: ఈనెల 21నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నందున 47 కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ జానకీ షర్మిల ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. కేంద్రాల వద్ద నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వసతులు కల్పించాలి



మాట్లాడుతున్న కిశోర్‌కుమార్

నిర్మల్‌రూరల్: ఈనెల 21 నుంచి పదోతరగతి పరీక్షలు నిర్వహించనున్నందున జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్షాకేంద్రాల్లో వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్‌లు, పరీక్షాకేంద్రాల ముఖ్య పర్యవేక్షకులు, అధికారులతో పరీక్షల సన్నద్ధత, ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో 47 పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. విద్య, రెవెన్యూ ఇతర శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పరీక్షలు విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. డీఈవో రామారావు, పరీక్షల సహాయ కమిషనర్ పరమేశ్వర్, విద్యాశాఖ పర్యవేక్షకుడు వెంకటరమణ, ఎస్వోలు రాజేశ్వర్, ప్రవీణ్‌కుమార్, లింబాద్రి తదితరులున్నారు.

బెట్టింగ్ జోలికి వెళ్లొద్దు

కుంటాల: యువత ఆన్‌లైన్ బెట్టింగ్‌ల జోలికి వెళ్లి మోసపోవద్దని ఎస్సై భాస్కరాచారి పేర్కొన్నారు. బుధవారం ఆదర్శ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. వేసవి నేపథ్యంలో చెరువుల వద్దకు వెళ్లవద్దని సూచించారు. కార్యక్రమంలో పోలీ స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుంట వద్ద పారిశుద్ధ్య పనులు

ఖానాపూర్: పట్టణంలోని శాంతినగర్ కాలనీలోని బొడ్డోని కుంట వద్ద బుధవారం మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. స్వచ్ఛ నిర్మల్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఇటీవల పట్టణంలో పర్యటించిన కలెక్టర్ బొడ్డోని కుంటను శుభ్రం చేయడంతోపాటు సుందరీకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అధికారులు, సిబ్బంది పొక్లెయిన్‌తో పారిశుద్ధ్య పనులు చేపట్టారు.

బడ్జెట్ ప్రతులు దహనం

నిర్మల్: రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సింగారి వెంకటేశ్ ఆరోపించారు. విద్యారంగానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ బుధవారం జిల్లాకేంద్రంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. విద్యారంగానికి 7.57శాతం అంటే 23,108 కోట్లు కేటాయించి చేతులు దులుపుకొన్నారని ఆరోపించారు. సర్కారు తీరును నిరసిస్తూ ఈనెల 21న పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు. రాజు, నవీన్, వెంకటేష్, రాహుల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

నిర్మల్‌చైన్‌గేట్: నిర్మల్–వెంగ్వాపేట ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ నిర్మల్ ఆర్‌అండ్‌బీ ఈఈ అశోక్‌కు బుధవారం యహియా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. గాజులపేట, యాహియ కాలనీ, గంజ్ వీధుల్లో మలుపులతోపాటు జంక్షన్ల వద్ద బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. మహమ్మద్ అన్వర్, ఫజల్ ఖాన్, మొహమ్మద్ ఇర్ఫాన్, మహమ్మద్ హబీబ్, ఎండీ అర్షత్ ఉన్నారు.

‘పది’ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

సోన్: పదోతరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంఈవో పరమేశ్వర్ అన్నారు. బుధవారం మండలంలోని లెఫ్ట్ పోచంపాడ్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం, సోన్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాలను పరిశీలించారు. ఆయన వెంట హెచ్‌ఎం ఆరాధన తదితరులు ఉన్నారు.

మరమ్మతులు చేసేదెప్పుడు?

- సమస్యల్లో స్వర్ణ ప్రాజెక్టు
- గేట్ల కిందివైపు దెబ్బతిన్న సిమెంటు కట్టడం
- లీకేజీలతో చివరి ఆయకట్టుకు అందని నీరు
- ఏటా పెరుగుతున్న వింగ్‌వాల్ బుంగ





స్వర్ణ ప్రాజెక్టు వింగ్‌వాల్‌కు ఏర్పడిన బుంగ

స్వర్ణ ప్రాజెక్టు వివరాలు

పూర్తిస్థాయి నీటిమట్టం 1183 అడుగులు
టీఎంసీలు : 1.484
మీటర్లు: 36,030
ప్రస్తుత నీటిమట్టం: 1173.9అడుగులు
నిర్దేశిత ఆయకట్టు: 10వేల ఎకరాలు

సారంగపూర్: సారంగాపూర్, నిర్మల్ మండలాల వరప్రదాయిని అయిన స్వర్ణ ప్రాజెక్టు సమస్యలతో సతమతమవుతోంది. ప్రాజెక్టు మరమ్మతులకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదు. దీంతో ప్రాజెక్టు ఆయకట్టు 10వేల ఎకరాలు కాగా ప్రస్తుతం 8వేల ఎకరాలకు మాత్రమే సాగునీరందించే పరిస్థితికి చేరింది. ఇందుకు ప్రధాన కారణం గేట్లకు లీకేజీలు, వింగ్‌వాల్‌కు ఏర్పడిన బుంగ, ప్రధాన కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారమే. ఇప్పటికైనా అధికారులు, పాలకులు నిధులు మంజూరు చేసి ప్రాజెక్టుకు మరమ్మతులు చేయించి.. చివరి ఆయకట్టుకు నీటిని అందించాలని ఆయా గ్రామాల రైతులు వేడుకుంటున్నారు.

వింగ్‌వాల్‌కు బుంగ..

కొన్నేళ్ల కిందట ప్రాజెక్టు వింగ్‌వాల్‌కు బుంగ ఏర్పడింది. అయితే అది ఏటేటా పెరుగుతూ వస్తున్నా.. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోవడం లేదని ఆయకట్టు రైతులు విమర్శిస్తున్నారు. ఇక స్వర్ణ ప్రాజెక్టు మూడు ప్రధాన కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయింది. మధ్య కాలువలో అధికారులు ఇటీవల కొంత పూడిక తీయించడంతో ప్రస్తుతం యాసంగి పంటలకు నీరందుతోంది. మిగతా అన్ని కాలువల్లో పూడిక, చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు తొలగించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

గేట్ల కింద దెబ్బతిన్న సిమెంటు లైనింగ్..

ప్రాజెక్టు గేట్లకు ఐదేళ్ల కిందట మరమ్మతులు చేపట్టినా లీకేజీలు మాత్రం ఆగలేదు. దీంతో తాత్కాలికంగా జనుముతో లీకేజీలను సవరిస్తూ వస్తున్నారు. అయితే గేట్ల లీకేజీలను అరికట్టేందుకు రూ.లక్షలు వెచ్చించి రబ్బర్ సీళ్లు వేయించినా ఫలితం లేకపోయింది. దీనికి కారణం గేట్లు ఎత్తి దింపే క్రమంలో రాపిడికి గురై గేట్ల కింద ఉండే సిమెంటు లైనింగ్ దెబ్బతినడమే. దీంతో ప్రతి ఏటా లీకేజీల సమస్యను పరిష్కరించేందుకు అధికారులు జనుముతోనే సరిపెడుతూ వస్తున్నారు.

ఏడాది కిందటే సీడబ్ల్యూసీకి నివేదిక..

ఈవిషయమై ఇక్కడి నీటిపారుదలశాఖ అధికారులు ఏడాది కిందట సీడబ్ల్యూసీకి ప్రాజెక్టు పరిస్థితిపై నివేదికలు సిద్ధం చేసి పంపించారు. అయితే నివేదికలు పంపి ఏడాది గడిచినా ఇప్పటికీ నిధులు విడుదల కాలేదు. వచ్చే ఖరీఫ్ సీజన్‌లో లీకేజీలు పెరిగిపోయే పరిస్థితి ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదేగాని జరిగితే విలువైన సాగునీరు గోదావరి పాలయ్యే ప్రమాదం ఉంది.

అధికారులు, పాలకులు స్పందించాలి..

అధికారులు, పాలకులు స్పందించి ప్రాజెక్టు మరమ్మతులకు ఈసారైనా నిధులు విడుదల చేయించి పూర్తిస్థాయి మరమ్మతులు చేయించాలని రైతులు కోరుతున్నారు.

పూడిక నిండింది



స్వర్ణ ప్రాజెక్టునే నమ్ముకుని మూడెకరాల్లో వరి సాగు చేస్తున్నా. అయితే ప్రాజెక్టు ప్రధాన కాలువలు, ఉపకాలువల్లో చెత్తాచెదారం, పూడిక నిండిపోవడంతో సాగు నీరందడం ఇబ్బందిగా మారింది. అధికారులు స్పందించి కాలువలకు మరమ్మతులు చేపట్టాలి. – నారాయణ, రైతు, జామ్

లీకేజీలను అరికట్టాలి



స్వర్ణ ప్రాజెక్టు గేట్ల ద్వారా ఏటా వేల క్యూసెక్కుల వరద నీరు వృథాగా పోతోంది. కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి ఉంది. నీటి వృథాను అరికడితే యాసంగిలో సాగుకు సరిపడా నీరందించే వెసులుబాటు ఉంటుంది. అధికారులు స్పందించి లీకేజీలను శాశ్వతంగా అరికట్టాలి. – నవీన్, రైతు, బోరిగాం

నివేదికలు పంపించాం

స్వర్ణ ప్రాజెక్టు లీకేజీలు, ఇతర సమస్యలపై ఉన్నతాధికారులకు, సీడబ్ల్యూసీకి నివేదికలు పంపించాం. గతంలో డ్యామ్ సేఫ్టీ బృందం అధికారులు సైతం పరిశీలన చేపట్టారు. నిధులు విడుదలైన వెంటనే మరమ్మతులు పూర్తి చేయించే దిశగా చర్యలు చేపడుతాం. – మధుపాల్, జేఈ, స్వర్ణ ప్రాజెక్టు

స్నేహితురాలి కుటుంబానికి అండ



సాయం అందిస్తున్న పూర్వవిద్యార్థులు

భైంసారూరల్: తమతో కలిసి చదివిన స్నేహితురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందించి అండగా నిలిచారు పూర్వవిద్యార్థులు. భైంసా మండలంలోని మహాగాం గ్రామానికి చెందిన సట్ల సుజాత కూతురు ఇటీవల అనారోగ్యానికి గురైంది. ఈ విషయం తెలిసి ఆమెతో నర్సాపూర్(జి) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1997–98లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు రూ.30వేలను జమ చేశారు. ఈ మొత్తాన్ని బుధవారం బాధిత కుటుంబానికి అందించి మానవత్వం చాటారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పద్మ, రాజవ్వ, మమత, చంద్రకాంత్, నవీన్, గోపిగౌడ్, చందు తదితరులు ఉన్నారు.

21నుంచి బాసరలో ప్రత్యేక పూజలు

బాసర: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర సరస్వతి అమ్మవారికి ఈనెల 21, 22 తేదీల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వేదపండితులు శ్రోతి అంకుశ్ ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం వేదపండితుల చేత మహారుద్ర పా రా యణం, నాట్యాచార్య వొద్దిపర్తి శ్రీనిధి శిష్య బృందంతో భరతనాట్య ప్రదర్శనలు, పురాణ వాచస్పతి అభినవ శుకబ్రహ్మశ్రీ పు రాణం మహేశ్వరశర్మచే లలితా వైభవ ప్రవచనం, శనివారం మంగళవాయిద్యాలతో శ్రీ మాధవానంద స్వామితో సరస్వతి అమ్మవారికి సౌభాగ్యద్రవ్య సమర్పణ, అష్టోత్తర (108)సువాసినీ మహాసమారాధన, పురా ణం మహేశ్వరశర్మ ప్రవచనం, శ్రీ మాధవానంద సరస్వతి స్వామివారికి పాదపూజ ఉంటుందని పేర్కొన్నారు. భక్తులు తరలిరావాలని కోరారు.

ఇందిరమ్మ ఇళ్లను నాణ్యతగా నిర్మించాలి



శిక్షకులతో అదనపు కలెక్టర్

నిర్మల్‌చైన్‌గేట్: త్వరలో చేపట్టే ఇందిరమ్మ ఇళ్లను నాణ్యతగా నిర్మించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. జిల్లాకేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ హౌసింగ్ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో మేస్త్రీలకు నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రాన్ని ఆయన హౌసింగ్ పీడీ కె.రాజేశ్వర్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా శిక్షణకు సంబంధించి పలు విషయాలు తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణంలో మేస్త్రీల పాత్ర కీలకమని.. తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో న్యాక్ ఇన్‌చార్జి ధ్యావంత్ రమేశ్, హౌసింగ్ ఏఈ షరీఫ్, సిబ్బంది మహేశ్, రవి, శిక్షకులు ఉన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రాలు తనిఖీ



కుంటాలలో పరిశీలిస్తున్న సీఐ నైలు

కుంటాల: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని భైంసారూరల్ సీఐ నైలు పరిశీలించారు. బుధవారం ఇంటర్ మొదటి సంవత్సరం కెమిస్ట్రీ పరీక్షకు 437 మంది విద్యార్థులకు 410 మంది హాజరవగా 27 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ నవీన్‌కుమార్, డీవో సంతోష్ తెలిపారు.

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఏఎస్పీ

కుభీర్: కుభీర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని భైంసా ఏఎస్పీ అవినాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్ విజయ్‌భాస్కర్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ తోట శ్రీనివాస్ ఉన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

తానూరు: గ్రామాల్లో నీటిఎద్దడి లేకుండా చూడాలని తహసీల్దార్ లింగంమూర్తి సూచించారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. తాగునీటి ఎద్దడి ఉన్న గ్రామాల వివరాలను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాలకు ప్రణాళికలు రూపొందించి ఉన్నతాధికారులకు అందించాలన్నారు. ఎంపీడీవో నసీరొద్దీన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పృథ్వీ, ఇన్‌చార్జి ఏపీవో శివలింగం, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

నర్సాపూర్(జి): తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని తహసీల్దార్ శ్రీనివాస్ సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో తాగునీటి సరఫరాపై సమావేశం ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు పైప్‌లైన్లు, బోర్లను పరిశీలించి లీకేజీలు ఉంటే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. డీటీ వాహీదొద్దీన్, ఎంపీడీవో పుష్పలత, భగీరథ ఏఈ రాజశేఖర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలని తహసీల్దార్ మోతీరాం.. సిబ్బందికి సూచించారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందికి నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడారు. ఎంపీడీవో వెంకటరమేశ్, ఈవోపీఆర్డీ సోలమాన్‌రాజ్, ఏపీవో జగన్నాథ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయిప్రసాద్, ఈసీ అనిల్ పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్‌పై రాయితీ వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రాజేశ్‌కుమార్

భైంసాటౌన్: ప్లాట్ల క్రమద్ధీకరణకు ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ ఫీజుపై కల్పించిన 25శాతం రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి.రాజేశ్‌కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ఎల్‌ఆర్‌ఎస్ మేళా నిర్వహించారు. ఈసందర్భంగా ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నవారికి ఫీజు రాయితీపై అవగాహన కల్పించారు. ఈనెల 31వరకు మాత్రమే గడువు ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీపీఓ అనురాధ, సిబ్బంది ఉన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చూడాలి

భైంసాటౌన్: తాగునీటి సమస్య రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి.రాజేశ్‌కుమార్, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ, మున్సిపల్ సంయుక్త ఆధ్వర్యంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై చర్చించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎండాకాలంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అవసరమైన చోట మున్సిపల్ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించినట్లు తెలిపారు. సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయాలని ఆదేశించినట్లు వివరించారు. డీఈఈ సంతోష్, రెవెన్యూ, మున్సిపల్ ఉద్యోగులు ఉన్నారు.

స్థలం కేటాయించాలని వినతి

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లాకేంద్రంలో మాదిగ సంఘ భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో అన్ని కులసంఘాలకు భవనాలు ఉన్నాయని.. మాదిగ కుల సంఘానికి భవనం లేకపోవడంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. వెంటనే స్థలం మంజూరు చేయాలని విన్నవించారు. గాజుల రవికుమార్, అడ్డిగ లక్ష్మణ్, బండి ఆనంద్, కత్తి నరేందర్, కత్తి సురేశ్, శివ దాసరి, దర్శనం సాయన్న, పడిగెల గంగాధర్, సాయేందర్, రాజేశ్, సుంకె ప్రభాకర్, కత్తి విష్ణు, బిక్క రాజేశ్వర్, బందిశీల సాగర్ ఉన్నారు.

అలరించిన వీడ్కోలు వేడుకలు



తానూరు : ఎల్వీలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు



లక్ష్మణచాంద: హాల్ టికెట్ అందిస్తున్న హెచ్‌ఎం

తానూరు: మండలంలోని ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థులు.. పదో తరగతి వారికి వీడ్కోలు పలికారు. ఎంఈవో నరేందర్ మాట్లాడుతూ పదోతరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, పాఠశాల పేరు నిలబెట్టాలని పేర్కొన్నారు. విద్యార్థుల నత్యాలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు శంకర్, భూమన్నయాదవ్, మాధవ్ రావ్, సుదర్శన్, సుజాతదేవి, రజనీకాంత్, రవీందర్, శిరీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనల అనంతరం హెచ్‌ఎం రాజునాయక్ హాల్ టికెట్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు అశోక్, హరిప్రసాద్, హంసలత పాల్గొన్నారు.

సారంగపూర్: మండలకేంద్రంలోని వింధ్య యూపీఎస్ పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేశ్వర్, మహిపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, దేవీ శంకర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

సోన్: మండలంలోని పాక్‌పట్ల, సిద్దులకుంట జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో బుధవారం పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా పాక్‌పట్ల పాఠశాల పదోతరగతి విద్యార్థులు రూ.20వేల విలువైన మైక్‌సెట్‌ను పాఠశాలకు విరాళం అందించారు. సిద్దులకుంట పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన ఎస్.మధుసూదన్‌రెడ్డి పరీక్ష సామగ్రి అందించారు. పలువురిని సన్మానించారు. పాక్‌పట్ల, సిద్దులకుంట హెచ్‌ఎంలు వెంకన్న, హరీశ్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు

లోకేశ్వరం: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. కళాశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. హెచ్‌ఎం సుధార్‌సింగ్ తదితరులున్నారు.

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు నిర్వహించారు.హెచ్‌ఎం రాజలింగం మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



నిర్మల్‌లో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



ఖానాపూర్‌లో..

నిర్మల్‌చైన్‌గేట్: అసెంబ్లీలో బీసీలకు 42శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఆమోదం తెలిపినందున బుధవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. అంబేడ్కర్ చౌక్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, సీతక్క, పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ఏఎంసీ చైర్మన్ సోమ భీమ్‌రెడ్డి, పార్టీ నాయకులు నందెడపు చిన్ను, సమరసింహారెడ్డి, అల్లూరి మల్లారెడ్డి, అల్లూరి కృష్ణవేణి, కత్తి నరేందర్, ఎస్పీ రాజు, రామకృష్ణ, చిన్నయ్య, భూరాజ్, శ్రీనివాస్, శ్రీకాంత్, రామ్‌రెడ్డి, విష్ణు, ఆనంద్ పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ నాయకులు దయానంద్, నిమ్మల రమేశ్, అంకం రాజేందర్, భూషణ్, మాజిద్, వెంకాగౌడ్, శ్రీనివాస్, రాజేశ్వర్, శంకర్, వీరేశ్, రవి, నారాయణ తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజేశ్వర్, ఈటెల శ్రీనివాస్, రాజేశ్, రాంరెడ్డి, రవి పాల్గొన్నారు.

సారంగపూర్: సారంగపూర్‌లో కాంగ్రెస్ నాయకులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ హాదీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దశరథ రాజేశ్వర్, ముత్యంరెడ్డి, నవీన్‌రెడ్డి, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

సోన్: మండలకేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండలాధ్యక్షుడు నక్కల మధుకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు స్వామి కాంతయ్య, లక్ష్మణ్, గంగాధర్ ఉన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని ఏఎంసీ కార్యాలయ ఆవరణలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. భైంసా ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్, వైస్ చైర్మన్ ఫారుక్, రాథోడ్ జయరాం, రామేశ్వర్, సతీశ్, శివనాథ్ తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

పరీక్షప్యాడ్లు, పెన్నులు అందజేత

కడెం: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన వంద మంది పదో తరగతి విద్యార్థులకు రాఘవేంద్ర ట్రస్ట్ చైర్మన్, జన్నారం మాజీ జెడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ పరీక్షప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లను అందజేశారు. ట్రస్ట్ సభ్యుడు ఎర్ర సురేశ్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

సారంగపూర్: మండలంలోని కంకెట, బీరవెల్లి, స్వర్ణ గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులకు కేఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా బుధవారం పరీక్షప్యాడ్లు, పెన్నులు, డిక్షనరీలను ట్రస్ట్ సభ్యుడు కోర్వ నవీన్ పంపిణీ చేశారు. మారుతి, నర్సయ్య, సురేందర్, రవీంద్రనాథ్‌రెడ్డి, రాజేశ్వర్, నారాయణరెడ్డి, సాయన్న ఉన్నారు.

నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని ఉర్దూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినులకు నర్సాపూర్ (జి) గ్రామానికి చెందిన ఎండీ.నోమాన్, ఎండీ.జాబీర్, జమీల్షా యువకులు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. హెచ్‌ఎం. విజయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

ఖానాపూర్: నర్సరీల్లోని మొక్కలను విధిగా సంరక్షించాలని ఎంపీవో రత్నాకర్‌రావు అన్నా రు. బుధవారం మండలంలోని గోడలపంపులో పర్యటించారు. వైకుంఠధామం, సెగ్రిగేషన్‌షెడ్, హరితవనం తదితరాలను పరిశీలించారు. సిబ్బంది ఉన్నారు.

ఇన్‌చార్జి ఏపీవోగా శివలింగం

తానూరు: తానూరు మండల ఇన్‌చార్జి ఈజీ ఎస్ ఏపీవోగా బుధవారం శివలింగం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏపీవో పోస్టు ఖాళీగా ఉండటంతో సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్‌ను ఇన్‌చార్జి ఏపీవోగా కొనసాగించారు. భైంసా మండల ఏపీవో శివలింగంకు తానూరు ఇన్‌చార్జి ఏపీవోగా నియమించినట్లు ఎంపీడీవో నసీరొద్దీన్ తెలిపారు.

గుప్పెడంత బియ్యం.. పేదోడికి సాయం



ఖలీల్‌కు బియ్యం అందిస్తున్న విద్యార్థులు

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు ఓ నిరుపేదకు అండగా నిలిచి ఔదార్యం చాటారు. గ్రామానికే చెందిన షేక్ ఖలీల్‌కు పూట గడవడం కష్టంగా ఉంది. రోజు మధ్యాహ్న భోజనం సమయంలో పాఠశాలకు వచ్చి భోజనం చేస్తున్నా డు. అతడి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు తమ వంతుగా తలో గుప్పెడు బియ్యాన్ని ఇంటి నుంచి తెచ్చి 30 కిలోలుగా పోగుచేశారు. ఇంకొందరు విద్యార్థులు దాచుకున్న డబ్బు(రూ.వెయ్యి)ను కలిపి అతడికి పాఠశాలలో అందించారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, స్థానికులు అభినందించారు. హెచ్‌ఎం నరేందర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.